నేడు మనదేశం ఎదుర్కొంటున్న సవాళ్ళు

1. మార్కు ప్రశ్నలు

1. నేడు మనదేశం ఎదుర్కొంటున్న రెండు ప్రధాన సమస్యలను పెర్కొనండి?

జ।। నిరుద్యోగం, నిరక్షరాస్యత, మతతత్వం, పేదరికం

2. లంచగొండితనం అంటే ఏమిటి?

జ।। చట్టబద్ధం కాని విధానాల ద్వారా ధనాన్ని సంపాదించడమే లంచగొండితనం.

3. ప్రాంతీయ తత్వం అంటే ఏమిటి?

జ।। ఓ ప్రత్యేక ప్రాంతం, తన భాషని, ఆచార వ్యవహారాల్ని, సంస్కృతిని, జీవన విధానాన్ని, ఆర్థిక ప్రగతిని నిలుపుకోవాలనే తీవ్ర ఆకాంక్షని కలిగి ఉండడమే ప్రాంతీయ తత్వం.

4. కులతత్వం అంటే ఏమిటి?

జ।। నిమ్నకులాల వారి కన్నా అధికులం అని ఉన్నత కులాలవారి భావించడమే కులతత్వం.

5. పిల్లల హక్కుల్ని తెల్పండి?

జ।। 1.జీవించే హక్కు 2. రక్షణ హక్కు 3. అభివృద్ధి హక్కు 4. భాగస్వామ్య హక్కు

6. హెబియస్ కార్పస్ రిట్ అంటే ఏమిటి?

జ।। అకారణంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయడానికి రాజ్యాంగం కల్పించిన అవకాశమే హెబియస్ కార్పస్ రిట్.

7. అస్పృశ్యత అంటే ఏమిటి?

జ।। ప్రాచీనకాలం నుంచి మనదేశంలో అగ్రకులాల వారు నిమ్న కులాలవార్ని దూరంగా ఉంచారు. ఈ ఆచారాన్ని అస్పృశ్యత అంటారు.

2. మార్కుల ప్రశ్నలు

1. పిల్లల హక్కుల్ని గురించి రాయండి?

జ।। – **జీవించే హక్కు:** ఆరోగ్యం, పౌష్టికాహారం, తగిన జీవన ప్రమాణం పొందే హక్కు
– **రక్షణ హక్కు:** క్రూరత్వం నుంచి, వేదింపుల నుంచి రక్షణ పొందే హక్కు
– **అభివృద్ధి హక్కు:** విద్య, శిశుపోషణ, సామాజిక భద్రత, విరామం, ఆటపాటలు, వినోదం, సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించి ఆనందించే హక్కు.
– **భాగస్వామ్య హక్కు:** బాలలకు భావ ప్రకటనా స్వాతంత్ర్యం, సంచార హక్కు, సమాచారం పొందే హక్కు, మతపరమైన హక్కు, ఆలోచనా హక్కు.

2. భారత దేశంలో ప్రాంతీయతత్వం గురించి రాయండి?

జ. 1. ఓ ప్రత్యేక ప్రాంతం తన భాష, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, ఆర్థికాంశాలు, జీవన విధానాలని పరిరక్షించుకునే దిశలో ఆవిర్భవించిన తత్వమే ప్రాంతీయతత్వం.

2. ప్రాంతీయతత్వం వల్ల దేశమంతటిపై కన్నా ఏదో ఓ ప్రాంతంపై ప్రత్యేకప్రేమ ఏర్పడుతుంది.

3. కొన్ని సందర్భాల్లో ఒకే రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంపై ప్రత్యేకమైన అభిమానం ఏర్పడుతుంది. ఉదా।। విదర్భ, గుర్ఖాలాండ్, ప్రత్యేక తెలంగాణ

3. రాజకీయ క్షేత్రంలో స్త్రీల ప్రస్తుత స్థానం ఏమిటి?

జ. 1. భారత రాజ్యాంగం స్త్రీలకు పురుషలతో సమాన స్థాయిని, రాజకీయ హక్కులని ప్రసాదించింది. వారికి ఓటుహక్కుని, రాజకీయ పదవికి దేనికైనా పోటీచేసే హక్కుని రాజ్యాంగం ప్రసాదించింది.

2. దేశ జనాభాలో స్త్రీలు 50% ఉన్నప్పటికీ రాజకీయ రంగంలో వారి స్థానం చాలా తక్కువ. గడిచిన 50 సం।।కాలంలో లోక్‌సభలో స్త్రీ సభ్యుల శాతం 8% కి మించలేదు. రాష్ట్రశాసన సభల్లోనూ స్త్రీ సభ్యుల సంఖ్య తక్కువే.

3. స్త్రీలకు స్థానిక సంస్థలలో 1/3 వంతు సీట్లు కేటాయించారు. ఈ అవకాశం వల్ల కొంతమేరకు రాజకీయాధికారం లభించింది.

4. లంచగొండితనం అంటే ఏమిటి?

జ. 1. తప్పుడు పద్ధతుల ద్వారా, చట్ట బద్ధంకాని విధానాల ద్వారా, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటం, యితరులను మోసం చేయడం ద్వారా పెదమొత్తంటో ధనాన్ని సంపాదించడాన్ని లంచగొండితనం అంటారు.

2. లంచగొండితనం మన దేశంలో తీవ్రమైన సమస్యగా మారింది.

3. లంచగొండితనం నిరోధించ డానికి లోక్‌పాల్, లోకాయుక్త వంటి సంస్థలు కొంతమేరకు ఉపయోగపడతాయి.

4. 1988 నాటి అవినీతి నిరోధక చట్టాన్ని కఠినంగా అమలుచేయటం ద్వారా ఈ సమస్యను కొంతవరకు అధిగమించవచ్చు.

5. మాదక ద్రవ్యాలకు బానిస కావటం వల్ల కలిగే ప్రమాదాలేవి?

జ. మాదకద్రవ్యాలు, నల్లమందు, గంజాయి, హెరాయిన్, కొకైన్, చరస్, మార్ఫిన్ మొ।।వి. ఇవి మత్తును కలిగిస్తాయి.

వీటివల్ల కలిగే ప్రమాదాలు

1. మాదక ద్రవ్యాలకు అలవాటుపడినవారు వాటిని వదల్లేరు. ఇంగిత జ్ఞానం నశిస్తుంది.

2. వీటికోసం ధనం లేకపోతే దొంగతనం, దోపిడి, అప్పులు వంటి పనులకు ఒడిగడతారు.

3. మాదక ద్రవ్యాలవల్ల ఆరోగ్యం పాడవుతుంది.

4. చట్ట రీత్యా వీటిని వాడటం నేరం. అందువల్ల రహస్యంగా వీటిని పొందటంలో నేరంచేసి అరెస్టు అవుతారు.
5. మాదక ద్రవ్యాల జాడ్యం కళాశాల్లోను, విశ్వవిద్యాలయాల్లోను ప్రవేశించి యువతీ, యువకులను బానిసలుగా చేస్తోంది.
6. పలు రకాల వ్యాధులు, నరాలు చిట్లిపోవడం, మతిభ్రమించటం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో మరణం సంభవిస్తుంది.

4 మార్కుల ప్రశ్నలు

1. సార్వత్రిక ప్రాథమిక విద్యాలక్ష్యాన్ని సాధించడానికి తీసుకోవల్సిన చర్యలేవి?

జ. 1. 1986లో ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం ఆశించిన ఫలితాలనివ్వలేదు.
2. సార్వత్రిక ప్రాథమిక విద్య నందించేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అధ్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.
3. నిర్ణీత వయఃపరిమితుల్లోని బాల బాలికలందరికీ నిర్భంద ప్రాథమిక విద్యనందిచాలి.
4. పాఠశాల చ దువు మధ్యలో మానివేసేవార్ని తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. వారికున్న ఇబ్బందులు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు ఆలోచించాలి.
5. పరిక్షాపద్ధతికి, నిలుపుదల పద్ధతికి బదులు ప్రత్యామ్నాయ పద్ధతతిని ప్రవేశపెట్టాలి. డిటెన్షన్ పద్ధతి వల్ల విద్యార్థులకి సం॥ చదువు వ్యర్థం అవుతుంది.
6. పాఠశాలల సామర్థ్యాన్ని, బోధనా నాణ్యతని పెంచాలి.
7. పాఠశాల భవనాల్ని నిర్మించి, వాటికి మంచినీటి సదుపాయం, లైబ్రరీ,ఆట స్థలం మొదలైన వాటికి నిధులు కేటాయించి వాటిని సక్రమంగా వినియోగించాలి.
8. వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో పాఠశాలల సంఖ్యను పెంచాలి.
9. బాలబాలికల తల్లితండ్రులకు వారి పిల్లల్ని పాఠశాలకు పంపడం వల్ల కలిగే ప్రయోజనాన్ని తెలియబరచాలి. వారిలో చైతన్యాన్ని తీసుకురావాలి.
10. బాలిబాలికలకు ఆకర్షించే బోధనాభ్యసన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా చదువు, పుస్తకాలు ఆర్థిక భారం కాకుండా చూడాలి. ఉచిత పుస్తకాలు పంపిణీ చేయాలి.

2. షెడ్యూల్డు తెగల, జాతుల స్థితిగతుల్ని మెరుగు పర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలేవి?

జ. 1. భూసంస్కరణలను చిత్తశుద్ధితో అమలుపరచాలి. కౌలు దారీ చట్టాలని అమలుపరచాలి.
2. గిరిజనుల భూములు, అటవీ భూములు అన్యాక్రాంతం గాకుండా చర్యలు తీసుకోవాలి.
3. దేశాభివృద్ధిలో వీరిని భాగస్వాములుగా చేయాలి.
4. షెడ్యూల్డు జాతుల, కులాల వారి సంక్షేమానికి, అభివృద్ధికి విద్యా కార్యక్రమాలు నిర్వహించాలి.
5. విద్యా సంస్థల్లో, స్థానిక సంస్థల్లో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల్లో, రాజకీయ పదవుల్లో

వీరికి కల్పించిన రిజర్వేషన్లు అమలు జరిగేటట్లు చూడాలి.

6. హాస్టల్ సదుపాయాలు, ఉచిత పుస్తకాల, దుస్తుల పంపిణీ, ఉపకారవేతనాలు మొ।। న సౌకర్యాలు వీరికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
7. ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో వీరికి తగిన ప్రాతినిధ్యం ఉండాలి.
8. వీరిపట్ల హీనభావంతో ప్రవర్తించే వారిని కఠినంగా శిక్షించాలి.

3. మన దేశంలో స్త్రీల భవిష్యత్ చిత్రాన్ని వర్ణించండి.

జ. 1. చాలా కాలంగా స్త్రీలు భారత సమాజంలో పురుషులతో సమానస్థాయికి నోచుకోలేదు. అయితే వారిలో వారి సమస్యల పట్ల క్రమ క్రమంగా అవగాహన పెరుగతోంది.

2. వారు స్వతంత్రంగా ఆలోచించి వ్యవహరిస్తున్నారు. తమ ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నారు.
3. ఈనాటి స్త్రీలు తమకు రక్షణనే కాక, వివిధ రకాల నిర్బంధాల నుంచి విముక్తిని కోరుకుంటున్నారు. ఈ కోరిక కేవలం సంక్షేమానికే కాదు, తగిన శక్తి యుక్తుల సమపార్జనకై
4. ప్రజా ప్రతినిధులుగా, కేంద్రరాష్ట్రాల మంత్రులుగా, పరిపాలనాధికారులుగా, సైనికులుగా, ఉపాధ్యాయులుగా, కార్యాలయ ఉద్యోగులుగా స్త్రీలు వివిధ రంగాల్లో ప్రవేశించి రాణిస్తున్నారు.
5. స్త్రీ, పురుషులు ఇరువురికీ శక్తియుక్తులు ఒకేవిధంగా ఉంటాయి. కాబట్టి వీరి మధ్య భేధ భావాన్ని పాటించరాదు.
6. స్త్రీల అభివృద్ధిని నిరోధించే సామాజిక, సాంస్కృతిక ఆచారాల్ని నిషేధించాలి.
7. స్త్రీలు పురుషులతో సమానంగా గుర్తింపు పొంది, వారు తమ హక్కుల్ని ఉపయోగించుకున్న నాడు మనదేశం వాస్తవంగా అభివృద్ధి చెందినట్లు భావించాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. 2001 లెక్కల ప్రకారం మనదేశ అక్షరాస్యత

ఎ) 52% బి) 62% సి) 65.38% డి) 55%

2. 2011 లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యత

ఎ) 74% బి) 62% సి) 70% డి) 60%

3. 2001 లెక్కల ప్రకారం మనదేశంలో స్త్రీల అక్షరాస్యత

ఎ) 20% బి) 37% సి) 39% డి) 54%

4. అక్షరాస్యతలో చిట్టచివరి స్థానంలోని రాష్ట్రం

ఎ) కేరళ బి) కర్ణాటక సి)బీహార్ డి) తమిళనాడు

5. జాతీయ అక్షరాస్యతా ప్రచార దళాన్ని స్థాపించిన సం।।

ఎ) 1988 బి) 1990 సి) 1953 డి) 1961

6. భాషా ప్రాతిపదికపై ఏర్పడ్డ మొదటి రాష్ట్రం

ఎ) బీహార్ బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) గోవా

7. ''భూమి పుత్రులు'' అనే భావన దేనిలో భాగం

ఎ) ప్రాంతీయతత్వం బి) సామ్యవాదం సి) కులతత్వం డి) మతతత్వం

8. వరకట్ను నిషేధచట్టం చేసిన సం॥

ఎ) 1966 బి) 1961 సి) 1988 డి) 1955

9. జాతీయ బాలల విధానాన్ని ప్రకటించిన సం॥

ఎ) 1976 బి) 1933 సి) 1948 డి) 1974

10. రాజ్యాంగంలోని ''ఏ ఆర్టికల్'' జీవించేహక్కు''ను తెలుపుతుంది.

ఎ) ఆర్టికల్ 20 బి) ఆర్టికల్ 21 సి) ఆర్టికల్ 22 డి) ఆర్టికల్ 23

11. దేశం మొత్తం జనాభాలో షెడ్యూల్డు కులాల జనాభా శాతం

ఎ) 18 బి) 23 సి) 30 డి) 33

12. మనదేశంలో శ్రమ విభజనతో పాటు, శ్రామిక విభజన సైతం ఉందని పేర్కొన్నవారు.

ఎ) అంబేద్కర్ బి) గాంధీజీ సి) పటేల్ డి) నెహ్రూ

13. పౌర హక్కుల చట్టం చేసిన సం॥

ఎ) 1935 బి) 1945 సి) 1955 డి) 1965

14. రాజ్యాంగంలో ఏ నియమం అస్పృశ్యతను తెలుపుతోంది

ఎ) 18 బి) 16 సి) 14 డి) 17

15. అక్షరాస్యతలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం

ఎ) గోవా బి) కేరళ సి) ఢిల్లీ డి) మిజోరం

జవాబులు

1)సి 2)ఎ 3) డి 4) సి 5) ఎ 6) బి 7) ఎ 8) బి 9) డి 10) బి

11) ఎ 12) ఎ 13) సి 14) డి 15) బి

ఖాళీలని పూరించండి

1. 2001 లెక్కల ప్రకారం దేశ అక్షరాస్యత శాతం% .....
2. ''అందరికీ విద్య'' కార్యక్రమం ప్రకటించిన సం॥ .....
3. ..... ప్రాతిపదికగా 1947 లో భారతదేశ విభజన జరిగింది.
4. ఆంధ్రప్రదేశ్ అవతరణ సం॥ ....., ఆంధ్రరాష్ట్ర అవతరణ సంవత్సరం .....
5. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి.....
6. ..... ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరిగింది.
7. బాలికల కనీస వివాహ వయస్సు .....
8. మన రాజ్యాంగంలోని ..... వ అధికరణం చిన్నపిలల్లను కఠినమైన పనుల నుంచి దూరం చేయలని చెప్పింది.
9. పిల్లలను కష్టతరమైన పనుల్లో నియమించడాన్ని నిషేదించిన చట్టం.....
10. స్వేచ్ఛాహక్కు ..... విధాలైన స్వేచ్ఛలకు అవకాశమిస్తోంది.
11. జీవించేహక్కుని ఇచ్చిన రాజ్యాంగ నిబంధన .....
12. అకారణంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయడానికి కల్పించిన అవకాశం.....
13. 2001 లెక్కల ప్రకారం భారతదేశంలో పురుషుల అక్షరాస్యత .....
14. రాయలసీమ, విదర్భ ప్రాంతాల ..... తత్వానికి ఉదాహరణ.
15. అవినీతి నిరోధక చట్టం చేసిన సం॥ .....

జవాబులు

1)65.38% 2)1990 3) మత 4) 1956 – నవంబర్ – 1, 1953 – ఆక్టోబర్ 1

5)పొట్టి శ్రీరాములు 6) భాషా 7) 18 సం॥ 8) 24 9) 1938 చట్టం 10) 6

11) స్వేచ్ఛాహక్కు 12)హెబియస్ కార్పస్‌రిట్ 13)75.85% 14)ప్రాంతీయ 15) 1988

జతపరచండి

I

1.	అక్షరాస్యత తక్కువ	( )	ఎ. కేరళ
2.	ఆంధ్రప్రదేశ్ అవతరణ	( )	బి. 1953
3.	అక్షరాస్యత ఎక్కువ	( )	సి. 1961
4.	ఆంధ్రరాష్ట్ర అవతరణ	( )	డి. 1956
5.	వరకట్న నిషేధ చట్టం	( )	ఇ. బీహార్

II

1.	జాతీయ బాలల విధానం	( )	ఎ. 1955
2.	షెడ్యూల్డ్ కులాలు, తెగలు	( )	బి. లంచగొండితనం
3.	పౌరహక్కుల రక్షణ చట్టం	( )	సి. రిజర్వేషన్లు
4.	హెబియస్ కార్పస్	( )	డి. 1974
5.	సమాజ వ్యతిరేక కార్యకలాపాలు	( )	ఇ. అకారణ అరెస్టు

III

1.	మాదక ద్రవ్యం	( )	ఎ. 29వ ఆర్టికల్
2.	సాంఘీక దురాచారం	( )	బి. బ్రిటీషు
3.	జీవించే హక్కు	( )	సి. రాయలసీమ
4.	అల్పసంఖ్యాక వారికి రక్షణాలు	( )	డి. చరస్
5.	విభజించు పాలించు	( )	ఇ. వరకట్నం
6.	ఉప ప్రాంతీయతత్వం	( )	ఎఫ్. 21వ ఆర్టికల్

జవాబులు

I

1)ఇ 2)డి 3)ఎ 4)బి 5)సి

II

1)డి 2)సి 3)ఎ 4)ఇ 5)బి

III

1)డి 2)ఇ 3)ఎఫ్ 4)ఎ 5)బి 6)సి